A1TV NEWS

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 40 ఆదివారం 06 08-2023 ఆగస్టు పేజీలు 4. వేల :4 /

## పుంగనూరు పుడింగీ...

# ఎవడ్రా నువ్వు?

### - శ్రీకాళహస్తి సభలో చంద్రబాబు ఫైర్

- శ్రీకాళహస్తిలో చంద్రబాబు సభ
- పోటెత్తిన జనాలు
- తనకు ప్రాణాలంటే భయంలేదని టీడీపీ అధినేత వెల్లడి
- నువ్వు ఒక్క దెబ్బ కొడితే నేను రెండు కొడతానని వార్నింగ్
- వాడొక బొత్స ఉన్నాడు అంటూ ఘాటు వ్యాఖ్యలు

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు రోడ్ షో, సభ నిర్వహించారు. చంద్రబాబు సభకు జనాలు పోటెత్తారు. నిన్న అంగళ్లు, పుంగనూరులో జరిగిన సంఘటనల నేపథ్యంలో, శ్రీకాళహస్తి సభలో చంద్రబాబు నిప్పులు చెరిగేలా ప్రసంగించారు.

తాను తీవ్రవాదంపై పోరాడానని, 24 క్లేమోర్ మైన్లు పేల్చినా తాను బతికానని స్పష్టం చేశారు. సాక్షాత్తు ఆ వెంకటేశ్వరస్వామే తనను కాపాడారని వెల్లడించారు. ఈ రాష్ట్రానికి నా అవసరం ఉందని వెంకటేశ్వరస్వామి నాడు నన్ను బతికించారు అని తెలిపారు. తాను దేనికీ భయపడే వ్యక్తిని కానని చంద్రబాబు స్పష్టం చేశారు.

"అలాంటి నేను నిన్న అంగళ్లు వస్తే అడ్డుకోవాలని, దాడి చేయాలని ప్రయత్నించారు. మనవాళ్లు గట్టిగా ప్రతిఘటించారు. ఇంత జరుగుతుంటే పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారు. అక్కడి నుంచి పుంగనూరు మీదుగా పూతలపట్టు వెళ్లాలనుకున్నాను. కానీ నేను పుంగనూరు మీదుగా వెళ్లకూడదంట... ఈ పుంగనూరు పుడింగి చెబుతాడు. ఎవడ్రా నువ్వు... ఏం తమాషాగా ఉందా నీకు? ఏమనుకుంటున్నారు మీరు? అక్కడ్నించి నేను పుంగనూరు వెళితే హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారు. వైసీపీ వాళ్లు దాడులు చేసేందుకే వచ్చారు. వారిని పోలీసుల గృహ నిర్బంధం చేయాలా, వద్దా? కానీ పోలీసులు చూస్తూ ఉండిపోయారు. శ్రీకాళహస్తికి నేను వచ్చాను... ఇక్కడ ప్రశాంతంగా సభ జరుగుతోంది... కారణం ఏంటంటే ఇక్కడికి వైసీపీ దొంగలు రాలేదు కాబట్టి. మన మీద దాడికి వస్తే ఏం చేస్తాం... తిరగబడతాం. నువ్వు కర్ర తీసుకొస్తే నేను కూడా కర్ర తీసుకొస్తా... నువ్వు ఒక్క దెబ్బ కొడితే నేను రెండు దెబ్బలు కొడతా. వివేకా మాదిరి గొడ్డలితో చంపితే, చచ్చిపోవడానికి ఇక్కడెవరూ సిద్ధంగా లేరు. రాష్ట్రమంటే ఏమనుకుంటున్నారు... ప్రజలనుకున్నారా, పశువులు, కోళ్లు అనుకున్నారా... కోసుకుని తినేయడానికి! సైకో పోవాలని పోస్టర్లు పెడితే తొలగిస్తున్నారు... ఆ పోస్టర్లతో కలెక్టర్లు, ఎస్పీలకు వచ్చిన ఇబ్బంది ఏమిటి? నిన్న జరిగిన ఘటనల పట్ల సిగ్గులేని నాయకులు బంద్ కు పిలుపునిచ్చారు. గ్రేట్ డీఐజీ ఉన్నారు.... నేను పుంగపూరులోకి పోయానంట. ఆ పుంగనూరు పుడింగి చెబితే నువ్వు నమ్ముతావా? పుంగనూరులోకి వెళ్లానా నేను... బైపాస్ రోడ్ లో వచ్చానంతే.



వాడొక బొత్స ఉన్నాడు.... నేను పుంగనూరు వెళ్లానంట... అందుకే దాడులు జరిగాయంట... లేకపోతే ఈయన నాకు భద్రత కల్పిస్తాడంట! బుద్ధి, జ్ఞానం ఉండి మాట్లాడుతున్నారా! నన్ను కూడా గొడ్డలివేటుతో లేపేయాలనుకుంటున్నారా... అది మీ వల్ల కాదు. కార్యకర్తలే నాకు శ్రీరామరక్ష" అంటూ చంద్రబాబు పేర్కొన్నారు.



## టీటీడీ కొత్త చైర్మన్ గా భూమన కరుణాకర్ రెడ్డి

### - ఈ నెల 8న ముగుస్తున్న వైవీ సుబ్బారెడ్డి పదవీకాలం

### - భూమనను టీటీడీ కొత్త ఛైర్మన్ గా నియమించిన జగన్.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 5:
టీటీడీ ఛైర్మన్ గా రెండో సారి బాధ్యతలను చేపట్టనున్న భూమనతిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ గా తిరుపతి వైసీపీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి నియమితులయ్యారు. ముఖ్యమంత్రి జగన్ ఆయనను ఈ పదవికి ఎంపిక చేశారు. ప్రస్తుతం ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్థానంలో ఆయన టీటీడీ ఛైర్మన్ గా బాధ్యతలను స్వీకరించబోతున్నారు. సుబ్బారెడ్డి పదవీకాలం ఈ నెల 8న ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త ఛైర్మన్ ను ఎంపిక చేశారు. ఛైర్మన్ గా బాధ్యతలను స్వీకరించడం ఇది ఆయనకు రెండోసారి. గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో 2006 నుంచి 2008 మధ్య ఆయన ఛైర్మన్ గా పని చేశారు. ప్రస్తుతం టీటీడీలో ఛైర్మన్ సహా 35 మంది పాలకమండలి సభ్యులు ఉన్నారు.

## చంద్రబాబు కనుసన్నల్లోనే పుంగనూరు ఘటన

### -మంత్రి బొత్స



పుంగనూరు ఘటన టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కనుసన్నల్లోనే జరిగిందని మంత్రి బొత్స సత్యనారాయణ ఆరోపించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన అనుచరులు రెచ్చగొడితే నీ బుద్ధి ఎటు పోయిందని చంద్రబాబును ప్రశ్నించారు.

ఎస్పీజీ సెక్యూరిటీ కలిగిన నేత ఎటు వెళ్తున్నారనే విషయం ముందుగా చెప్పాల్సిన అవసరం లేదా? అని నిలదీశారు. పుంగనూరు ఘటనను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, దీనికి చంద్రబాబే బాధ్యత వహించాలని, అంతేకాదు టీడీపీ అధినేతపై చర్యలు తీసుకోవాలని అన్నారు. మరోవైపు, పుంగనూరు ఘటనలో గాయపడిన పోలీసులను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ... చంద్రబాబు రాజకీయంగా దివాలా తీశారని, అంతులేని ఆవేదన, ఆలోచనతో బాధపడుతున్నారని ధ్వజమెత్తారు. పుంగనూరు బైపాస్ నుండి వెళ్తామని పోలీసులకు రూట్ మ్యాప్ ఇచ్చి, కావాలనే పుంగనూరులోకి వెళ్లే ప్రయత్నం చేశారన్నారు. పోలీసులపై విచక్షణారహితంగా దాడి చేశారని, చంద్రబాబు రెచ్చగొట్టడం వల్ల టీడీపీ కార్యకర్తలు దాడి చేశారన్నారు. పోలీసులపై ఇలా దాడి జరిగిన ఘటనలు ఇటీవలి కాలంలో లేవన్నారు.

## సెప్టెంబర్ 1న ముంబైలో

## ఇండియా కూటమి 3వ సమావేశం

ముంబై: ప్రతిపక్ష ఇండియా(ఇండియన్ నేషనల్ దెవలప్‌మెంటల్ ఇన్‌క్లూసివ్ అలయన్స్) కూలమి మూడవ సమావేశం సెప్టెంబర్ 1న ముంబైలో జరగనున్నది. ఈ సమావేశం శివసేన(ఉద్ధవ్ థాక్రే వర్గం) ఆధ్వర్యంలో జరగనున్నట్లు ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు సంజయ్ రౌత్ శనివారం ప్రకటించారు.మహా వికాస్ అఘాడి(ఎంవిఎ) సమావేశం అనంతరం సంజయ్ రౌత్ విలేకరులతో మాట్లాడుతూ ఇండియా సమావేశానికి రానున్న ముఖ్యమంత్రులతోసహా ప్రతిపక్ష నాయకులకు ఆగస్టు 31వ తేదీ రాత్రి శివసేన ఆతిథ్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. రెండు రోజులపాటు జరిగే ఈ సమావేశాలు నగర శివార్లలోని గ్రాండ్ హయత్ హోటల్‌లో ఆగస్టు 31వ తేదీ సాయంత్రం ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు.సెప్టెంబర్ 1న ఉదయం 10 గంటలకు చర్చలు ప్రాంరంభమవుతాయని, సమావేశం అనంతరం విలేకరుల సమావేశం ఉంటుందని రౌత్ వివరించారు. ఇండియా సమావేశంలో పాల్గొనడానికి వచ్చే ప్రతిపక్ష నాయకులకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు, ప్రయాణ



సౌకర్యాల గురించి రాష్ట్ర ప్రభుత్వంతో ఎంవిఎ నాయకులు మాట్లాడతారని ఆయన చెప్పారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రానున్నట్లు ఆయన తెలిపారు.

## నా రక్తంలోనే నంద్యాల ఉంది: భూమా అఖిలప్రియ

తనను నంద్యాలకు వెళ్లవద్దని పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగా జరిగిన ప్రచారాన్ని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ నాయకురాలు భూమా అఖిలప్రియ ఖండించారు. తనను నంద్యాలకు వెళ్లవద్దని చంద్రబాబు చెప్పలేదని స్పష్టం చేశారు. తాను ఎలాంటి పుకార్లను పట్టించుకోనని తెలిపారు. నంద్యాల అనేది తన రక్తంలోనే ఉందని, ఈ నియోజకవర్గానికి దూరమయ్యే ప్రసక్తే లేదన్నారు. రాయలసీమను ఈ ప్రభుత్వం మళ్లీ రాక్షససీమగా మారుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.కాగా, 2014లో తల్లి మరణం తర్వాత రాజకీయాల్లోకి వచ్చిన అఖిలప్రియ వైసీపీ నుండి ఆళ్ళగడ్డ నియోజకవర్గం నుంచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2016లో టీడీపీలో చేరారు. 2019లో ఆళ్ళగడ్డ నుండి పోటీ చేసి ఓడిపోయరు. అయితే భూమా కుటుంబానికి ఆళ్లగడ్డతో పాటు నంద్యాలలో పట్టు



ఉంది. దీంతో నంద్యాలపైనా దృష్టి సారించారు. నంద్యాల నుండి 2014లో భూమా నాగిరెడ్డి, 2017 ఉప ఎన్నికల్లో భూమా బ్రహ్మానంద రెడ్డి గెలిచారు. 2019లో మాత్రం వైసీపీ నుండి శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి గెలిచారు.

## జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. ముగ్గురు ఆర్మీ జవాన్ల వీరమరణం



జమ్మూకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో నిన్న ఉగ్రవాదులతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఆర్మీ జవాన్లు అమరులయ్యారు. హలాన్ అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు నక్కినట్టు సమాచారం అందుకున్న భద్రతా దళాలు కార్డన్ సెర్చ్ నిర్వహించాయి. గమనించిన ఉగ్రవాదులు కాల్పులు జరపగా భద్రతా సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. ఉగ్రవాదుల కాల్పుల్లో ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలు కాగా, ఆ తర్వాత వారు మరణించినట్టు ఆర్మీ తెలిపింది. మరణించించిన సిబ్బంది చేతిలో ఉన్న నాలుగు ఏకే-47 రైఫిళ్లను ఓ ఉగ్రవాది లాక్కెళ్లాడు. ఉగ్రవాదుల కోసం వేట కొనసాగుతున్నట్టు అధికారులు తెలిపారు.

# కులమత రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నాం.

## -ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 5:
కుల మత రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైయస్ఆర్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 38వ వార్డు వైయస్సార్ నగర్ లో 133వ రోజు వార్డు ఇన్చార్జి టీవీ రమణ వార్డు కౌన్సిలర్ టి సావిత్రమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పాల్గొని ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా? లేదా? సిఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలన పట్ల సంతోషంగా ఉన్నారా? లేదా? అని ప్రజలను ఆరా తీశారు. ప్రజలు కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలతో మా కుటుంబాలు చాలా సంతోషంగా ఉన్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఎమ్మెల్యే శిల్ప రవి రెడ్డికి ప్రజలందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
ఈ సందర్భంగా నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని వైఎస్ఆర్ నగర్ లో రెండవ రోజు కడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం లో పాల్గొనడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల వివరిస్తూ సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని చెప్పారు. ఓట్ల కోసం ఇంటికి వచ్చే నాయకులు అప్పట్లో ఉండే వారని, ఇప్పుడు ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కరించడం కోసం ప్రతి ఇంటికీ వస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటికి



ప్రభుత్వం నుండి చేకూరిన లబ్ధిని వివరిస్తూ బుక్ లెట్లను లబ్ధిదారులకు అందజేశారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మబ్బున్నిసా, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంశావళి వైసిపి నాయకులు అంకాలయ్య, బాబురావు, తిరుపతయ్య, జాకీర్ హుస్సేన్, అన్వర్ భాష, రామకృష్ణారెడ్డి, ప్రసాద్ రెడ్డి, పుల్లమ్మ, వెంకటస్వామి, ఆచారి, రాము, ఉమాకాంతయ్య ,బాబు ,చిరు, సోమశేఖర్ ,శివ ,గోరే ,ముర్తుజాచెన్నప్ప ,మరియు వార్డు సచివాలయ సిబ్బంది మరియు వాలంటరీలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# తరగతులు నిర్వహించని బీఈడీ కశాశాలపై చర్యలు తీసుకోవాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 5:
నంద్యాల , కర్నూలు ఉమ్మడి జిల్లాలలో బీఈడీ సర్టిఫికేట్ కోసం పక్క రాష్ట్రాల నుండి విద్యార్థులు పోటీ పడటం , ఎటువంటి తరగతులు నిర్వహించకుండా , ఒకే ఫ్యాకల్టీని మూడు నాలుగు కాలేజీలకు చూపిస్తూ , ఒడిస్సా , పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల విద్యార్థుల నుండి లక్షలాది రూపాయలు వసూలు చేసుకుంటూ వారికి అడ్మిషన్లు ఇస్తూ , వారు కాలేజీలకు రాకపోయినా వారి యొక్క సర్టిఫికేట్లు రాయలసీమ యూనివర్సిటీ అధికారులు వెరిఫికేషన్ చేయడం వెనుక ఆంతర్యమేమిటనీ , మీరేమైనా బీఈడీ కాలేజీల వద్ద ముడుపులు తీసుకుంటున్నారా అని రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ ( ఆర్వీఎఫ్ ) రాష్ట్ర అధ్యక్షులు రామినేని రాజునాయుడు , బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ, విద్యార్థి-యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు పెరుగు శివకృష్ణ యాదవ్ , ఏఐవైఎల్ జిల్లా అధ్యక్షులు చల్లా సురేష్ బాబులు ఆర్.యూ అధికారులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా శనివారం నాడు నంద్యాలలోని ఆర్వీఎఫ్ కారాలయంలో విలేఖర్లతో మాట్లాడుతూ... నంద్యాల , కర్నూలు ఉమ్మడి జిల్లాలలో తరగతులు నిర్వహించని బీఈడీ కశాలలపై చర్యలు తీసుకోవాలని , బీఈడీ కశాలలతో ముడుపులు తీసుకుంటూ విద్యాప్రమానాలు గాలికి వదిలేస్తున్న రాయలసీమ యూనివర్సిటీ అధికారులపై చర్యలు తీసుకొని , విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న బీఈడీ కళాశాలల పర్మిషన్ రద్దు చేయాలని రామినేని రాజునాయుడు , శివకృష్ణ యాదవ్ , చల్లా సురేష్ బాబులు డిమాండ్ చేశారు.
నంద్యాల జిల్లాలో బీఈడీ కళాశాలలకు సరైన వసతులు , తరగతులు నిర్వహించకుండా దూరవిద్య కేంద్రాలుగా యాజమాన్యాలు నిర్వహిస్తూ లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారన్నారు.



తక్షణమే వీటిపై విచారణ జరిపించాలని లేని పక్షంలో యూనివర్సిటీలో నిర్వహించే వెరిఫికేషన్ ను అడ్డుకొని , ఉమ్మడి జిల్లాలలో నిరాహార దీక్షలు చేపడుతామని వారు హెచ్చరించారు.
ఈ సమావేశంలో నేతలు రామకృష్ణా , ప్రవీణ్ , గోపాల్ , శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధితులకు

# ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం ఇవ్వాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 5:
ప్రమాదానికి మున్సిపల్ కమిషన్ నిర్లక్ష్యం వల్ల మార్కెట్లో భద్రత పరిశుభ్రత లేకపోవడమైన ప్రధాన కారణం. సిపిఐ. ఏఐటీయూసీ.
నంద్యాల ఫ్రూట్ మార్కెట్లో అగ్ని ప్రమాదం జరిగి నష్టపోయిన వ్యాపారస్తులకు నష్టపరిహారం ప్రభుత్వం ఆదుకొని చెల్లించి మైనార్టీ కార్పొరేషన్ ద్వారా వారికి రుణాలు ఇచ్చి అన్ని విధాలుగా ఆదుకోవాలని. మార్కెట్లో జరిగిన అగ్ని ప్రమాదానికి ప్రధాన కారకుడు మున్సిపల్ కమిషనర్ రవిచంద్ర రెడ్డి మార్కెట్ నుండి పన్నులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ పరిశుభ్రత. భద్రత కల్పించడంలో అశ్రద్ధ వహించడం వల్ల ప్రమాదం జరిగిందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి.ఎస్ బాబా ఫక్రుద్దీన్. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి సుంకయ్య సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జీ సోమన్న. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ సుబ్బరాయుడు. ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బాలకృష్ణ. ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు. సిపిఐ నాయకులుఖలీల్ భాష.మా భాష.తెలిపారు. పట్టణంలో ఫ్రూట్ మార్కెట్లో భారీగా జరిగిన అగ్నిప్రమాదాన్ని సిపిఐ ఏఐటియుసి ప్రతినిధి బృందం పరిశీలించారు.ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ. నంద్యాల పట్టణంలోని నడిబొడ్డున ఉన్న ఫ్రూట్ మార్కెట్లో జరిగిన అగ్ని ప్రమాదంలో దాదాపు కోటి రూపాయలు నష్టం జరగడం విచారకరమని బాధాకరమని అన్నారు.
పట్టణంలోని ఫ్రూట్ మార్కెట్లో వేల లక్షల రూపాయలు రూము బాడిగలు పన్ను రూపంలో డబ్బులు వసూలు చేసిన మున్సిపల్ అధికారులు భద్రత పరిశుభ్రత కల్పించడంలో ఎందుకు నిర్లక్ష్యం చేశారని ప్రశ్నించారు. మొన్న వచ్చిన వర్షా కాలంలో కూరగాయల మార్కెట్లోని రూములు పైకప్పు కూలి అక్కడి వ్యాపారస్తులకు ప్రజలకు గాయాలు కావడం జరిగింది కానీ ఇంతవరకు కూడా మున్సిపల్ కమిషనర్ గాని మున్సిపల్ అధికారులు కానీ ఎవరూ పరిశీలించకపోవడం దుర్మార్గమని. మార్కెట్లో



రాత్రిపూట తాగుబోతులు వీరంగం చేయడం జరుగుతుందని పోలీసు అధికారులు కూడా వాటి మీద దృష్టి పెట్టకపోవడం కూడా ఒక కారణమని అన్నారు.కావున వెంటనే. రాష్ట్ర ప్రభుత్వం అధికారులుస్థానిక శాసనసభ్యులు. చొరవ తీసుకొని మార్కెట్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టి జరిగిన అగ్రిప్రదాయంలో నష్టపోయిన వ్యాపారస్తులకు నష్టపరిహారం వచ్చే విధంగా వారిని ఆదుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మైనార్టీ కార్పొరేషన్ ద్వారా వారికి రుణాలు ఇచ్చి ఆదుకోవాలని తెలిపారు.

# నులిపురుగుల నివారణ పై శిక్షణా కార్యక్రమం.

ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల ఆగస్టు 5:
ఐదవ తేదీ ఆగస్టు 2023. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు
ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలకు ఉపాధ్యాయులకు జాతీయ నులి పురుగుల నివారణ శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో సుబ్రహ్మణ్యం గారి అధ్యక్షతన నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం హాజరై విద్యా వైద్య శాఖలు మరియు ఐసిడిఎస్ సిబ్బంది సమన్వయంతో పదవ తేదీన జరిగే నులిపురుగుల నివారణకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.డాక్టర్.విజయ్ కుమార్ మాట్లాడుతూ కలుషితమైన మట్టి ద్వారా
అపరిశుభ్రమైన చేతులతో చేతులు శుభ్రము చేసుకోకుండా ఆహారం తీసుకోవడం వల్ల నులి పురుగులు నోటి ద్వారా ప్రేగు ల్లోకి చేరి ప్రేగుల్లో రక్తాన్ని మరియు పోషకాలను పీల్చుకుని రక్తహీనతను మరియు ఫోషకాహార లోపాన్ని కలుగజేస్తుందని తెలిపారు. 6 నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం వలన రక్తహీనతను ఫోషకాహార లోపాన్నిఅధిగమించవచ్చని తెలిపారు.ఒకటి నుండి రెండు సంవత్సరాల పిల్లలకు అర్ధ మాత్ర క్రష్ చేసి నీళ్లలో కలిపి తాగించాలని తెలిపారు. రెండు నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఒక మాత్ర చప్పరించాలని తెలిపారు.
నులి పురుగులు ఉన్న పిల్లల్లో చికాకు ఏకాగ్రత లోపించడం ఎత్తుకు తగిన బరువు లేకపోవడం అలసట ,బొడ్డు చుట్టూ కడుపులో నొప్పి మల ద్వారము నందు దురద పుడుతోంది అని తెలిపారు. గోళ్ళతో గోకి నప్పుడు గోళ్ళల్లో గుడ్లు మరియు నులిపురుగులు చేరి నోటి ద్వారా తీసుకున్నప్పుడు వ్యాధి వ్యాప్తి చెందుతుంది అని తెలిపారు
కాబట్టి సిబ్బంది ప్రజల్లో నులిపురుగుల నివారణ పై అవగాహన కల్పించి జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిరివెళ్ల ఎర్రగుంట్ల ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ఉపాధ్యాయులు అంగన్వాడీ కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





# నష్టపోయిన ఫ్రూట్ మార్కెట్ బాధితులను ఆదుకోవాలి.

## - టిడిపి నాయకులు తులసిరెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 5:
గాంధీ చౌక్ లో ఉన్నటువంటి కూరగాయలు మరియు హెూల్ సేల్ ఫ్రూట్స్ మార్కెట్ పవర్ సర్క్యూట్ వల్ల కాలిపోయిన సంఘటన తెలుసుకొని హుటాహుటిన మార్కెట్ చేరుకున్న తెలుగుదేశం పార్టీ నాయకుడు ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ లోని హెూల్ సేల్ ఫ్రూట్ మార్కెట్లో చెలరేగిన మంటల వల్ల భారీ నష్టం జరిగిందని న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి అన్నారు, ఈ సందర్భంగా సంఘటన స్థలాన్ని తన ఆత్మీయ స్నేహితులతో, అనుచరులతో, కార్యకర్తలతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీగా నష్టపోయిన



ఫ్రూట్స్ వ్యాపారస్తులను ఆదుకోవాలని, నంద్యాల జిల్లా కలెక్టర్ జరిగిన నష్టం పైన అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ మరియు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ, తదితరుల నేతృత్వంలో నివేదికను తయారుచేసి వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తూ డిమాండ్ చేశారు. అక్కడే ఉన్న ముస్లిం మైనార్టీ మర్చంట్ వ్యాపారస్తులు జరిగిన నష్టాన్ని వివరిస్తూ సుమారు దానిమ్మ పండ్లు, బత్తాయి పండ్లు, యాపిల్ పండ్లు బాక్సులు, కర్బూజ పండ్లు మొత్తం బుగ్గిపోయి సుమారు 80 లక్షల రూపాయలు నష్టం వాటిల్లినదితెలిపారు. అక్కడ ఉన్నటువంటి మార్కెట్ ఫ్రూట్స్ నిర్వాహకులు జరిగిన విషయాలను కలాం తెలియపరిచారు. ఫైర్ సిబ్బంది మార్కెట్లోకి వచ్చి మంటలను అదుపులోకి తేవడం జరిగిందని వివరించారు. న్యాయవాది తులసిరెడ్డితో పాటుకాపు సామాజకవర్గం నాయకుడు మాజీ కౌన్సిలర్ చింతల సుబ్బరాయుడు, ప్రముఖ కాంట్రాక్టర్ ఎస్కే చాంద్బాషా, నాయ్యవాది డాఎజి.బాలస్వామి,రామక్రిష్ణ యాదవ్, రామయ్య యాదవ్, బచ్చు నాగేశ్వర్ రెడ్డి, ఎన్ లక్ష్మణ్, గోవర్ధన్ గౌడ్, పాల్గొన్నారు

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం.

ఆంధ్ర ప్రగతి గడివేముల ఆగస్టు 5:
గడివేముల మండలం బిలకలగూడూరు ప్రాథమికోన్నత పాఠశాలలో 10 సంవత్సరాలు పనిచేసి బదిలీపై వెళ్లిన రవి కుమార్, శ్రీధర్ మరియు గుల్జార్ లను పాఠశాల ఇంచార్జీ హెచ్.ఎం రాంబాబు రెడ్డి మరియు ఉపాధ్యాయులు శ్యామల, హేమలత, సుజాత, లక్ష్మి ప్రసన్న, జవేరియా, సోహైబ్, సర్దార్ బాషా కలిసి సన్మానించారు.బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక జిల్లా అధ్యక్షులు కె. సతీష్ కుమార్ ప్రత్యేక అతిధిగా హాజరై ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారాయణ జిందాల్ యాజమాన్యం నుండి రవికుమార్ మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 5:
సాంఘిక సంక్షేమ జిల్లా అధికారిని చింతామణి మేడం గారికి వినతి పత్రం అందజేసిన బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ,విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంకిరి రామచంద్రుడు ఆంధ్రప్రదేశ్ విద్యార్థి నాయకుడు వేణుమాధవ్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని,, జిల్లా వ్యాప్తంగా వున్న సాంఘిక సంక్షేమ హాస్టల్లో సొంతభవనాలు నిర్మించాలని, పెండింగ్ లో ఉన్న డైట్, కాస్మెటిక్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని,, విద్యార్థులకు హాస్టల్లో సన్న బియ్యంతో ఆహారం అందించాలని,,ఖాళీగా ఉన్న వాచ్మెన్,,కుక్కు,,కమాటి పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని చింతామణి మేడం మాట్లాడుతూ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.



# విద్యారంగంలో నాణ్యమైన విద్యను అందించాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 5:
నంద్యాల లో జరిగిన సమావేశంలో ఆర్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు రవి శంకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగా నిపుణులు చేసిన పోరాటాల నేపథ్యంలో పార్లమెంటు లొ 86 రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 21 ఏ లోని అంశాలను సవరించి 6-14 సంవత్సరాల విద్యార్థులందరికీ నిర్బంధ ఉచిత విద్యను అందించాలని 2009 నూతన విద్య హక్కు చట్టం అమల్లోకి వచ్చింది. ఈ చట్టం అమల్లోకి వచ్చినప్పటికీ విద్యారంగంలోని సమస్యలు ఏమాత్రం పరిష్కరించబడలేదు అమలు చేయలేదు ముఖ్యంగా విద్య రంగానికి ప్రభుత్వం కేటాయింపులు నామ మంత్రం గానే ఉన్నాయి. ఉపాధ్యాయులు విద్యార్థి నిష్పత్తి కానీ నాణ్యమైన విద్యను అందించడం లేకపోవడం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు రోజురోజుకు పడిపోవటం మరీ ముఖ్యంగా బాలికల సంఖ్య తగ్గిపోతూ వస్తుంది పాఠశాల విద్యలోని అనేక సమస్యలు విద్యారంగంలో అలాగే మిగిలిన ఉన్నాయి ఎస్సీ ఎస్టీ మరియు గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్ రాష్ట్ర కమిటీ సభ్యులు ప్రశాంత్ జిల్లా అధ్యక్షులు మణికంఠ పాల్గొన్నారు.



ఆంధ్ర ప్రగతి తెలుగు దినపత్రిక
ఆదివారం 06 08-2023 ఆగస్టు

# పోలీసులపై కర్రలు, రాళ్లతో దాడి క్రూరత్వం - డీఐజీ ఆర్ఎన్ అమ్మిరెడ్డి

**ఉద్దేశపూర్వకంగానే జిల్లాలో పోలీసులపై దాడులు, అల్లర్లు సృష్టించారు**

**పోలీసులపై దాడులకు పాల్పడిన వారిని చట్టపరమైన చర్యలు. - ఎస్పీ రిశాంత్ రెడ్డి**

ఆంధ్ర ప్రగతి చిత్తూరు ఆగస్టు 5:
విధి నిర్వహణలో ఉన్న పోలీసులను విచక్షణా రహితంగా బీర్ బాటిళ్లు, కర్రలు, రాళ్ళతో దాడి చేసి వారిని గాయపరచడం ఎంతో క్రూరత్వం అని అనంతపురం రేంజ్ డి.ఐ.జి. ఆర్.ఎన్.అమ్మి రెడ్డి పేర్కొన్నారు. అనుమతి లేని మార్గంలో రావడానికి ప్రయత్నించి శాంతి భద్రతలకు భంగం కలిగించే ఉద్దేశంతో పోలీసులపై దాడులకు పాల్పడి అల్లర్లు సృష్టించిన వారిని ఎవరిని వదిలిపెట్టమని జిల్లా ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి తెలిపారు. పోలీసులపై దాడులకు పాల్పడిన వారు ఎంతటి వారైన ఉపేక్షించేది లేదన్నారు. వారి పైన చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ నెల 4వ తేదీన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పుంగనూరు కార్యక్రమం నేపద్యంలో జరిగినటువంటి విధ్వంస చర్యలపై చిత్తూరు పోలీస్ గెస్ట్ హౌస్ వద్ద మీడియాతో అనంతపురం రేంజ్ డి.ఐ.జి. ఆర్.ఎన్.అమ్మి రెడ్డి, చిత్తూరు ఎస్పీ వై.రిశాంత్ రెడ్డి, మాట్లాడారు. ఈ సందర్భముగా డి.ఐ.జి. అమ్మిరెడ్డి మాట్లాడుతూ.. ముందుగా నిర్ణయించిన మార్గంలో కాకుండా అకస్మాతుగా మార్చుకొని పుంగనూరులోనికి చంద్రబాబు ప్రవేశించాలని ప్రయత్నించారన్నారు. ఆ సమయంలో అక్కడ విధి నిర్వహణలో ఉన్న పోలీసులతో కొందరు నాయకులు గొడవకు దిగి వారి విధులకు ఆటంకం కలిగించి అక్కడ ఉన్న బ్యారికేడ్లను తొలగించారన్నారు. అల్లరి మూకలను అదుపు చేసే క్రమంలో స్వల్పంగా లాఠీ ఛార్జ్ చేయడం జరిగింది. స్వల్ప లాఠీ ఛార్జ్ చేసిన వారు అక్కడి నుండి వెళ్ళకుండా పెద్ద పెద్ద రాళ్ళను పోలీసులపైకి విసిరి ప్రాణాలకు సైతం హాని కలిగించే విధంగా చేస్తూ పోలీసు వాహనాలు ద్వంసం చేసి వాటికి నిప్పు పెట్టడం జరిగిందని డీఐజీ పేర్కొన్నారు.
పోలీస్ డిపార్టుమెంటు నిష్పక్షపాతంగా ఎల్లప్పుడూ ప్రజల ధన, మన ప్రాణాలు కాపాడటానికి శాంతి భద్రతలు కాపాడడానికి నిరంతరం విధులు నిర్వర్తిస్తుంటారు. పోలీసులు ఏ పార్టీకి అతీతం కాదన్నారు. కొంతమంది అల్లరి మూకలు పోలీసుల వెంటపడి కర్రలతో దాడి చేశారన్నారు. ఇది చాల దురదృష్టకరమన్నారు. జరిగిన ఈ గొడవలో పోలీసులు అత్యంత సమన్వయం పాటించి వారి వద్ద ఆయుధాలు ఉన్న కూడా తొందరపాటు చర్యలకు లోనుకాకుండా నియంత్రణతో గాయాలపాలైన కూడా తమ విధి నిర్వర్తిస్తూ ప్రజలకు మరియు శాంతి బద్రతలకు ఎటువంటి భంగం కలగకుండా అల్లరి మూకలను కట్టడి చేయడంలో జిల్లా ఎస్పీ, సిబ్బంది అందరు లా %డ% ఆర్డర్ ను చక్కగా నిర్వహించారన్నారు. ఇంతటి విధ్వంసం జరిగిన పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయి కాని ప్రజలకు ఎటువంటి గాయాలు కానీ అవ్వలేదని తెలిపారు.జిల్లా ఎస్పీ రిశాంత్ మాట్లాడుతూ.. నారా చంద్రబాబు నాయుడు వారి కార్యక్రమం ప్రకారం పుంగనూరులోనికి రావడానికి ఎటువంటి అనుమతి తీసుకోలేదు. వారు ఇచ్చిన కార్యక్రమం ప్రకారమే 400 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసాం. వారు కార్యక్రమం ప్రకారము పుంగనూరులోనికి రాకుండా హైవే పై చిత్తూరు కు వెళ్ళవలసి ఉంది. శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని తగిన పోలీసు బందోబస్తుతో బ్యారికేడ్లను ఉంచడం




జరిగింది. అయిన కూడా కొంతమంది అల్లరి మూకలు దౌర్జన్యంగా పుంగనూరులోకి ప్రవేశించాలని వాగ్వాదానికి దిగారు. కొంతమంది అల్లరిమూకలు ముందుగానే తెచ్చుకున్న బీర్ బాటిల్స్, కర్రలు, రాళ్ళతో పోలీసుల పైకి దాడికి పాల్పడ్డారు. సుమారు 2000 మంది అల్లరి మూకలు చాల అమానవీయంగా దాడి చేసారు. ముందస్తు ప్రణాళిక లో బాగంగానే పోలీసులపై దాడులు జరిగాయి. వారిని అడ్డుకునే క్రమంలో మొదటగా బాష్ప వాయువు ప్రయోగించి వారి పై స్వల్ప లాఠీ ఛార్జ్ చేయడం జరిగింది. లాఠీ ఛార్జ్ చేసినప్పటికీ అల్లరి మూకలు ఏ మాత్రం తగ్గకుండా పోలీసుల పై ఇష్టమొచ్చినట్టు విచక్షణారహితంగా కర్రలు, రాళ్ళతో దాడి చేసి పోలీసు వారిని తీవ్రంగా గాయపరిచారు. 50 మంది పోలీసులు రాళ్ల దాడిలో గాయపడ్డారు. 13 మంది పోలీసు వారికి తీవ్ర గాయాలయ్యాయి. ఇందులో ఒక కానిస్టేబుల్ కు ఎడమ కన్ను కు గాయమవ్వగా అతని ఎడమ కన్ను చూపు మందగించిడం గమనార్హం. రెండు పోలీసు వాహనాలను ద్వంసం చేసి వాటికి నిప్పు పెట్టారు. ఈ చర్యలో బాగంగా ఇప్పటికే వీడియోల ద్వారా 40మందిని గుర్తించి వారి పై కేసులు నమోదు చేసామని, ఇంకా దర్యాప్తు జరుగుతోందని ఎవరైతే ఈ అల్లర్లకు పాల్పడ్డారో అందరిని త్వరలో అరెస్ట్ చేస్తామని తెలిపారు. గాయాలైన పోలీసులను పుంగనూరు హాస్పిటల్ నుండి మెరుగైన చికిత్స కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి చికిత్స అందిస్తున్నాం. ఈరోజు ఉదయం డి.ఐ.జి, ఎస్పీ ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించి గాయాలపాలైన వారికి అందరికి 10,000 రూపాయలను అందించి వారు త్వరగా కోలుకునే విధంగా మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు.

# పేదవారి ఆరోగ్యానికి జగనన్న భరోసా. -ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 5:
నంద్యాల మెడికల్ కళాశాల ఉందన్నారు. నంద్యాల నియోజకవర్గ ప్రజల తరుపున ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే వైద్య సేవలను మరింత విస్తృతం చేస్తూ 104, 108 సేవలే కాకుండా పేదవాని ఇంటి వద్దకువైద్య సేవలను అందిస్తూ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తీసుకువచ్చి ఆరోగ్య రక్షణ.. కల్పిస్తున్నామన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ సర్వజన హాస్పెటల్ ఆధునీకరణ, నూతన ఓపీ విభాగం, ఆపరేషన్ థియేటర్లు, వైద్యుల సేవలను అందిస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ కింద బ్లాక్ ఫంగస్, కరోనా వైద్య సేవలను చేర్చి పేదలకు ప్రాణంపోశారన్నారు. ప్రత్యేకంగా ఎంతో ఖర్చుతో కూడుకున్న కేన్సర్ వైద్యానికి నిధులను మంజూరు చేశారని, అలాగే కిడ్నీ డయాలసిస్ కొరకు రోగులకు ఆర్థిక సాయం, ఉచిత డయాలసిస్ సౌకర్యం కల్పించామన్నారు. మరెన్నో వైద్య సేవలు అందిస్తూ భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అందరికి ఆదర్శంగా నిలిచామని గర్వంగా చెబుతున్నామన్నారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్నారని నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఆరోగ్యశ్రీ, స్పెషల్ ఆఫీసర్ డా. అశోక్, వైఎస్సార్సీ వైద్య విభాగం జనరల్ సెక్రటరీ డా. ఆదిమూలపు సతీష్ కుమార్, అధ్యక్షుడు డా. సుబ్బారెడ్డి, కడప ఇంచార్జి డా. ప్రతాప్రెడ్డి. డా.రఫీ పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో ఆరోగ్యశ్రీ పథకం అమలు, నేటికి ప్రజలకు అందిన వైద్యసేవల వివరాలను వెల్లడించారు.
ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్ డా.



అశోక్, నంద్యాల ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి మాట్లాడుతూ... పేదవారి ఆరోగ్యానికి జగనన్న భరోసాగా నిలిచారని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రారంభించారని, పేదల గుండెల్లో నిలిచిపోయారన్నారు. వారి ఆశయ సాధనకు అనుగుణంగా వారి తనయుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆరోగ్యశ్రీ వైద్యసేవలను మరింత మెరుగు పరుస్తూ 3వేల 500 వందలకు పైగా వైద్య చికిత్సలు, ఆపరేషన్లను నిర్వహిస్తూ పేదల జీవితాలకు వెలుగులు నింపుతున్నారని.. తెలిపారు. నవరత్నాలను ప్రవేశపెట్టి నవశకానికి నాంది పలికారన్నారు. గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని నీరుగారుస్తూ ఆరోగ్యశ్రీ పథకం క్రింద అనుమతులు పొందిన హాస్పెటల్ లో పొందిన వైద్యసేవలకు అందించాల్సిన వైద్యఖర్చులను సకాలంలో మంజూరు చేయక పెండింగ్లో ఉంచారన్నారు. వాటిని కూడా వైఎస్సార్సీపీ ప్రభుత్వం బాకయిలను చెల్లించారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి విద్య, వైద్య రంగాలను ప్రధానంగా ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో 17 నూతన మెడికల్ కళాశాలల ఏర్పాటుకు నిధులను మంజూరు చేశారన్నారు. ఫస్ట్ ఫేస్ లో 5కళాశాలకు అడ్మిషన్లకు అనుమతులు రాగా అందులో నంద్యాల మెడికల్ కళాశాల ఉందన్నారు. నంద్యాల నియోజకవర్గ ప్రజల తరుపున ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే వైద్య సేవలను మరింత విస్తృతం చేస్తూ 104, 108 సేవలే కాకుండా పేదవాని ఇంటి వద్దకువైద్య సేవలను అందిస్తూ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తీసుకువచ్చి ఆరోగ్య రక్షణ.. కల్పిస్తున్నామన్నారు. నంద్యాల జిల్లా కేంద్రంలో ప్రభుత్వ సర్వజన హాస్పెటల్ ఆధునీకరణ, నూతన ఓపీ విభాగం, ఆపరేషన్ థియేటర్లు, వైద్యుల సేవలను అందిస్తున్నామన్నారు. ఆరోగ్యశ్రీ కింద బ్లాక్ ఫంగస్, కరోనా వైద్య సేవలను చేర్చి పేదలకు ప్రాణంపోశారన్నారు. ప్రత్యేకంగా ఎంతో ఖర్చుతో కూడుకున్న కేన్సర్ వైద్యానికి నిధులను మంజూరు చేశారని, అలాగే కిడ్నీ దయాలసిస్ కొరకు రోగులకు ఆర్థిక సాయం, ఉచిత దయాలసిస్ సౌకర్యం కల్పించామన్నారు. మరెన్నో వైద్య సేవలు అందిస్తూ భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అందరికి ఆదర్శంగా నిలిచామని గర్వంగా చెబుతున్నామన్నారు



## జాతీయ రహదారిపై ఉన్న నిర్వాసితులకు

# ఇళ్లపట్టాలను పంపిణీ.

**.- ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 5:
గత ఎన్నో ఏళ్ల నుండి నంద్యాల పట్టణం నూనెపల్లె ప్రాంతంలోని జాతీయ రహదారికి ఇరువైపుల ఉంటున్న నిర్వాసితులకు ఆశ్రయం కల్పించి వారికి ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాల్బాష్ చేతులమీదుగా ఇళ్లపట్టాలను పంపిణీ చేశారు. వీరితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, రాష్ట్ర దృశ్యకళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఆర్డీఓ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ రమాదేవి, మార్కెట్ యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, మాజీ కౌన్సిలర్ అనీల్ అమృతరాజ్, వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.
నంద్యాల జిల్లాగా ఏర్పడిన తర్వాత పట్టణం దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో నూనెపల్లె జాతీయ రహదారిపై ఉంటున్న నిర్వాసితులకు ప్రత్యామ్నాయం చూపిస్తూ ఆశ్రయం కల్పించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇల్లు లేక నూనెపల్లె ప్రాంతంలో హైవే పక్కన నివాస గృహాలు చేసుకొని జీవిస్తున్న వారికి అండగా నిలిచి నేడు నంద్యాల ఆర్డీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఇండ్ల పట్టాలను పంపిణీ చేసి వారి కలను నెరవేర్చిన ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా కు లబ్ది దారులు కృతజ్ఞతలు తెలిపారు.

# రాచర్ల తాసిల్దార్ కార్యాలయంలో ఏసీబీకి చిక్కిన అవినీతి చేప.



ఆంధ్ర ప్రగతి రాచర్ల ఆగస్టు 5:
రాచర్ల తహసీల్దార్ కార్యాలయంలో ఏసీబీ రైడ్స్ నిర్వహించారు. వీఆర్వో పీక్కిలి వెంకటేశ్వర్లును ప్రశ్నిస్తున్న ఏసీబీ అధికారులు ఏసీబీ అధికారులు లుంగీలు కట్టుకొని రైతు లాగా వచ్చి వల పన్ని పట్టుకున్న వైనంవీఆర్వోను పట్టించిన సత్యవోలు గ్రామానికి చెందిన గజ్జ శంకరయ్య.

# ప్రమాదానికి గురైన ఫ్రూట్ మార్కెట్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి.

**- టిడిపి నాయకులు జగత్ విద్యాత్ రెడ్డి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 5 :
నంద్యాల గాంధీ చౌక్ లో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదానికి గురైన హెూల్సేల్ ఫ్రూట్స్ మార్కెట్ ను పరిశీలించిన టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి.
ఏ విధంగా అగ్ని ప్రమాదం జరిగిందో దానిపైన విచారించి నష్టపోయిన వారికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసిన టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి .ఈ ప్రమాదంలో నష్టపోయిన వారికి భూమా కుటుంబం , టిడిపి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చిన టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి. (

# పుంగనూరులో చంద్రబాబుపై వైసీపీ నాయకులు చేసిన దాడిని ఖండించిన మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 5:
పుంగనూరులో చంద్రబాబు నాయుడు గారి పై జరిగిన రాళ్ళ దాడిని ఖండించిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియ.చంద్రబాబు లాంటి నాయకుని పైనే దాడి చేస్తే రాష్ట్రనికి ఇదేం దరిద్రం అనిపిస్తుంది... మాజీ మంత్రి భూమా అఖిలప్రియ.ప్రజలు మిమ్మల్ని నమ్మి ఓట్లు వేసి ఎన్నుకుంటే ఇలాంటి దాడులు చేయడానికా అని ప్రశ్నించిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియ.రాయల సీమను రాక్షస సీమ గా మార్చిన వై.సి.పి ప్రభుత్వం అన్న మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ.రాయలసీమకు ప్రాజెక్టును తీసుకొని వచ్చింది ఎన్టీఆర్ మరియు చంద్రబాబు నాయుడు, రాజశేఖర్ రెడ్డి, మరిరాయల సీమకు మీరు ఏమి చేశారో చెప్పాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ప్రశ్నించిన మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ. చంద్రబాబు మీటింగ్ లో ఏమి చెప్పినారో వినకుండా వైసీపీ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి చంద్రబాబు నాయుడుని విమర్శించడం విడ్డూరం.చంద్రబాబును తిట్టాలి జగన్ మోహన్ రెడ్డి వద్ద పదవులు తీసుకోవాలి అనే విధంగా వైసీపీ నాయకులు పనిచేస్తున్నారు. ఆళ్లగడ్డలో గంగుల కుటుంబం కమిషన్ రాజకీయాలు, నీచ రాజకీయాలు చేస్తున్నారు.ఇంట్లో కొడుకుకు సలహాలు ఇవ్వలేని నువు ప్రభుత్వనికి జలవనుల శాఖ కు ఏమి సలహాలు ఇస్తారని గంగుల ప్రభాకర్ రెడ్డిని ప్రశ్నించిన మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ.సిద్దేశ్వరం ప్రాజెక్టు కమిటీ వేసి రైతులకు న్యాయం చేస్తామని చంద్రబాబు చెప్పారు.ఆళ్లగడ్డకు ముఖ్యమంత్రి వచ్చినప్పుడు రైతుల గురించి ఒక్కమాట అడగలేదు ఎక్కడైతే కమిషన్ వస్తాయో వాటి గురించి మాత్రమే మాట్లాడారు.సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆళ్లగడ్డకు వచ్చి అభివృద్ధి కోసం వంద కోట్లు ఇస్తామని చెప్పారు మరి ఇంతవరకు ఏ ఒక్క కోటి రూపాయలు అయినా వచ్చిందా అని ప్రశ్నించిన మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ప్రశ్నించారు.చంద్రబాబునాయుడు తిరుగుతుంటే ఇప్పుడే ఇలా ఉంటే రేపు అధికారంలోకి వస్తే ఎలా ఉంటుందో అని వైసీపీ కి నాయకులకు భయం పట్టుకుంది అన్న మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ.గంగుల ప్రభాకర్ రెడ్డి కర్నూలు కు న్యాయ రాజధాని తీసుకొని వస్తామని చెప్పారు మీరు చెప్పిన న్యాయ రాజధాని ఏమైంది అని ప్రశ్నించిన మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ. వైసిపి ప్రభుత్వాన్ని చూసి ప్రజలు అసహ్యించుకుంటారు.వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని 20,30 సంవత్సరాలు వెన్నక్కి తీసుకుని వెళ్లారు అన్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ.



# మహిళలపైన హింసను ఆపాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 5:
మణిపూర్ మహిళలను నగ్నంగా ఊరేగిస్తే అలాంటి నిందుతులపైన చర్యలు తీసుకోలేని ఈ ప్రభుత్వం గద్దె పైన ఉండటం న్యాయమా..ఈ ప్రభుత్వం గద్దె దిగాలని దేశ ప్రజలందరూ భావిస్తున్నారని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి అన్నారు.హింస పై మహిళలు పోరు యాత్ర పేరుతో జులై 28 నుండి ఆగస్టు 8 వరకు ఐద్వా ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర యాత్ర శనివారం నంద్యాల కు చేరుకుంది. ఈ సందర్భంగా గాంధీ చౌక్ లో ఏర్పాటు చేసిన సభలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమాదేవి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి నాయకత్వం లోని ప్రభుత్వం మహిళల పట్ల వ్యవహారిస్తున్న తీరును దుయ్యబట్టారు.మహిళలపైన రోజు రోజుకు అనేక రూపాల్లో హింస పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్ లో కుక్కి మహిళలపైన హిందూ మత చందస వాదులు నగ్నంగా తిప్పి అత్యాచార సంఘటనలకు పాల్పడిన వారిని శిక్షించడంలో ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హెూం మంత్రి ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని ఆమె ఆరోపించారు. తన నేరం రుజువు కాకుండా జడ్జిని చంపిన వ్యక్తి కేంద్ర హెూమంత్రిగా ఉండటం దురదృష్టకరమన్నారు. అత్రాస్,కత్వ, గుజరాత్, ఉద్ధవ్ వంటి ప్రాంతాల్లో మహిళలపైన అఘాయిత్యాలు చేసిన నిందుతులకు ఈ ప్రభుత్వం రక్షణ ఇస్తున్న ఈ ప్రభుత్వానికి అధికారంలో ఉండే అర్హత లేదన్నారు. ఇది కేవలం ప్రజా చైతన్యం తోనే సాధ్యమౌతుందన్నారు. ఆర్ ఎస్ ఎస్ ఆదేశాలతో కేంద్ర ప్రభుత్వం నడుస్తుందన్నారు. రాష్టంలో కూడా వైసిపీ ప్రభుత్వం బిజెపి అడుగు జాడల్లో నడుస్తుందన్నారు. మహిళలు మగవాళ్ల కళ్లకింద అణిగి మెలిగి ఉండాలనే సంస్కృతికి తెరలేపుతుందన్నారు. ఈ ధోరణి మంచిది కాదన్నారు. ప్రతిపక్ష పార్టీలు స్పందించాలన్నారు. రాష్టంలో టిడిపి, వైసీపీ స్నేహాన్ని ఆసరా చేసుకోని ఆర్ ఎస్ ఎస్ చాప కింద నీరుల విస్తరిస్తుందన్నారు. మనకు మనమే రాక్షగా ఉండాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బిజెపి అడుగు జాడల్లో నడుస్తున్నాడని తెలిపారు. సనాతన ధర్మాన్ని విద్యాసంస్థల్లో ప్రచారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలించిందన్నారు. మహిళా లు దేశంలో బ్రతకాలంటే ఆర్ ఎస్ ఎస్, బిజెపి లను ప్రజా చైతన్యంతో ప్రారద్రోలాలని ఆమె పిలుపునిచ్చారు.అనంతరం రాష్ట్ర కోశాధికారి సావిత్రి మాట్లాడుతూ మహిళా పై జరుగుతున్న హింస ను అరికట్టాలన్నారు. ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంహింస లేని సమాజ నిర్మిద్దాం పేరుతో మహిళా సంఘం ఆధ్వర్యంలో బస్సు యాత్ర ప్రారంభం అయిందని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు టి. నిర్మల అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల మహిళల్లో చైతన్యం నింపుతూ హిందూపూరం నుండి బయలు దేరిన జాత నంద్యాల కు చేరుకుందన్నారు.దేశంలో ఎక్కడో ఒక్క చోట మహిళలపైన అత్యాచారాలు పెరిగిపోతున్నాయాన్నారు. మహిళలు,



చిన్నపిల్లలు వృద్దులని కూడా చూడకుండా అఘాయిత్యలకు పాల్పడుతున్నారన్నారు. అత్యాచారాలను హింసను అరికట్టలేక ఇంటర్ నెట్ లు నిషేడించమని చెప్పడం దేశ వ్యవస్థకే సిగ్గుచేటన్నారు.
ఇంటర్ నెట్ లు నిషేదిస్తే జరిగే సంఘటనలు జరుగకుండా ఆగుతాయా, మన రక్షణ వ్యవస్థ, పోలీస్ వ్యవస్థ లు ఏమైపోయాయని నిర్మల ప్రశ్నించారు. ఈ వ్యవస్థలను పనిచేయించలేకపోవడం సిగ్గు చేటన్నారు. ఇది దేశ పౌరులకే అవమానం మన్నారు. మహిళలపైన అత్యాచారాలు దాడులు హింస ఆపకపోతే ఈ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పుతామని హెచ్చరించారు.పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టే మహిళా క్రీడాకారుల పైన బిజెపి ఎంపీ లైంగిక వేదింపులకు గురి చేస్తున్నారని చెప్పిన ఆ ఎంపీ ని సస్పెండ్ చేయకపోవడం శోచనియమన్నారు.మహిళలపైన దాడులను అరికట్టాలని పొక్సో చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని నిర్మల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అంతకు ముందు మహిళా కళాకారులూ చేపట్టిన సంస్కృతిక చైతన్య కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమం లో ఐద్వా సీనియర్ నాయకురాలు సత్యనారాయణ అమ్మగారు మహిళా నాయకురాలు భాను, అన్నమ్మ, శంషాద్, షమీం బేగం, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై జరుగుతున్న హింసకాండను అరికట్టలేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.

ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 05:
మహానంది మండలం గాజులపల్లెలోని నాలుగు రోడ్ల కూడలి నందు హింసపై మహిళల పోరుయాత్రలో భాగంగా రాష్ట్రజాత మహిళా కళాకారులతో ఆటపాటలతో ప్రదర్శన కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి రమాదేవి,రాష్ట్ర ట్రెజరర్ శ్రీమతి సావిత్రమ్మ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల దేశంలోని మహిళలకు రక్షణ కరువవుతుందని, రోజురోజుకు హింసకాండ, అత్యాచారాలు, లైంగిక వేధింపులు విపరీతంగా పెరిగిపోతున్నాయని అన్నారు. ఎన్నికలప్పుడు మహిళల భద్రత గురించి, సమానత్వం గురించి గొప్పలు గా చెప్పుకొని రాజకీయ పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత వారి గురించి వారి హక్కుల గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కేంద్రంలోని బిజెపి నిర్లక్ష్య వైఖరివల్ల మణిపూర్ రాష్ట్రంలో మహిళల పైన క్రూరమైన హింస జరుగుతుందని, ఢిల్లీలోని మహిళా మలయోధుల పై జరిగిన లైంగిక వేధింపులకు కారణమైన బిజెపి ఎంపీలను రక్షించుటకు బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. బిజెపి మహిళలను రెండవ స్థాయి వ్యక్తులుగా, లైంగిక వస్తువులుగా, మనువాద మూకలను రెచ్చగొడుతున్నదని. మహిళలకు రక్షణగా ఉన్న ఫొక్సో చట్టాన్ని ఎత్తివేయడానికి



ప్రయత్నిస్తుందన్నారు. ఆడపిల్లలు స్కూలు కాలేజీలకు పంపాలన్న, ఉద్యోగాలకు పంపాలన్న ఎలాంటి అఘాయిత్యాలు జరుగుతాయేమో అని తల్లిదండ్రులు భయపడే పరిస్థితి దేశంలో ఏర్పడిందన్నారు. కావున మహిళలపై అత్యాచారాలు దాడులు లైంగిక వేధింపులు తగ్గాలంటే ప్రభుత్వాలు మద్యం మత్తు పదార్థాలను నియంత్రించేందుకు చట్టాలు చేపట్టాలని, హింస అస్లీలత అసమానతలు ప్రేరేపించే చలనచిత్రాలను, టీవీ సీరియల్స్ ను ఇంటర్నెట్ కార్యక్రమాలను నిషేధించాలని అందుకు ప్రభుత్వం మీడియా మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ స్థాయి నుంచి మహిళల్లో చైతన్యం కలిగించేందుకై కళారూపాల ద్వారా మహిళ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం నిర్వహిస్తున్నామని , ఆగస్టు ఎనిమిదో తేదీన విజయవాడలోని జింఖానా గ్రౌండ్లో మహిళలతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు.కావున ఈ జిల్లాలోని మహిళలందరూ సభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి. నిర్మల, ఉపాధ్యక్షురాలు షమీంబేగం, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు,వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కోటకొండ భాష,అమృత, కృష్ణవేణ, సరస్వతి, ఫాతిమా, మద్దిలేటి ,నాగార్జున, సౌరవ్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.



# కేసి కెనాల్‌కి సాగునీరు అందించాలి

## -వరి సాగు భూమిలో ఆరతడి పంట కష్టమే.
## -నిర్లక్ష్యం చేస్తే రైతులు నష్టపోతారు.. సిపిఐ.

ఆంధ్ర ప్రగతి జూపాడుబంగ్లా ఆగస్టు 5:
నందికొట్కూరు నియోజకవర్గ రైతులు అత్యధిక శాతం కేసి కెనాల్ పరివాహక ప్రాంతంలో వేల హెక్టర్ లో వరి పంటలు సాగు చేస్తారని జూన్ మాసంలో రావాల్సిన సాగునీరు ఆగస్టు అవుతున్న రాకపోవడం వల్ల రైతుల పొలాలు బీడులుగా మారుతున్నాయని, వరి పంట సాగు చేసే పొలాల్లో అరతడి పంటలు పండవని రైతులు నష్టపోకుండా తక్షణమే కేసి కెనాల్ కు సాగునీరు అందించి ఆదుకోవాలని లేనిపక్షంలో కేసి కెనాల్ కార్యాలయా ముట్టడి తప్పదని సిపిఐ జిల్లా నాయకులు ఎం రమేష్ బాబు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.. శనివారం మండలంలోని భాస్కరాపురం గ్రామ కేసీ కెనాల్ లో రైతులతో కలిసి ఆందోళన చేసి మాట్లాడారునాయకులు నరసింహ, రైతులు స్వామన్నా, ఈశ్వర్, దేవ భూషణం,రాజు తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్‌లో మళ్లీ హింసాకాండ

## - కాల్పుల్లో ముగ్గురు వ్యక్తుల దుర్మరణం - ఉగ్రవాదుల పనిగా అనుమానం

ఇంఫాల్,ఆగస్ట్5 :
మణిపూర్‌లో మళ్లీ హింసాకాండ చెలరేగింది. బిష్ణుపూర్ జిల్లా, క్వాక్టా పట్టణంలో శుక్రవారం రాత్రి జరిగిన కాల్పుల్లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఇద్దరు తండ్రీకొడుకులు ఉన్నారు. ఈ తండ్రీకొడుకులిద్దరినీ ఉగ్రవాదులు కాల్చి చంపేసి, ఆ తర్వాత వారి మృతదేహాలను కత్తులతో ముక్కలు చేశారు. దీంతో మణిపూర్‌లో గత కొన్ని నెలలుగా హింస కొనసాగుతూనే ఉంది. తాజాగా శనివారం ఉదయం బిష్ణుపూర్ జిల్లాలో ఉగ్రవాదులు జరిపిన దాడుల్లో ముగ్గురు మృతి చెందారని పోలీసు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మణిపూర్‌లోని బిష్ణుపూర్ జిల్లాలోని క్వాక్తా సమీపంలోని ఉఖ్హా తంపఖ్ గ్రామంలో శనివారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో ఉగ్రవాదులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో ఉగ్రవాదులు తండ్రీకొడుకులిద్దరు, మరో వ్యక్తిని దారుణంగా హత్య చేసి చంపారని పోలీసులు శనివారం తెలిపారు. హత్యకు గురైన గ్రామస్తులు నిద్రిస్తున్న సమయంలో ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపి, కత్తులతో పొడిచి చంపారని పోలీసులు తెలిపారు. దాడి చేసిన ఉగ్రవాదులు చరచంద్‌పూర్ నుండి వచ్చినట్లు పోలీసులు పేర్కొన్నారు. కొండలు, లోయల మధ్య, కేంద్ర భద్రతా బలగాలు నిర్వహించబడుతున్న బఫర్‌జోన్‌ను ఉగ్రవాదులు ఉల్లంఘించి.. దాడి చేశారని, ఈ ఘటన తీవ్ర ఆందోళన కలిగించిందని పోలీసులు వర్గాలు తెలిపాయి. అత్యంత బాధాకరమైన మరో విషయం ఏమిటంటే, మృతులు ముగ్గురూ శుక్రవారం వరకు సహాయక శిబిరాల్లోనే ఉండేవారు. పరిస్థితి మెరుగుపడిందనే ఉద్దేశంతో వీరు శుక్రవారమే క్వాక్టా పట్టణంలోని తమ నివాసాలకు వెళ్లారు. తండ్రీకొడుకులిద్దరూ నిద్రలో ఉండగా కాల్చి చంపడం అత్యంత అమానుషం. ఈ హత్యాకాండ గురించి తెలుసుకున్న స్థానికులు వెంటనే రోడ్లపైకి వచ్చి, చురాచాంద్‌పూర్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ భద్రతా దళాలు వారిని అడ్డుకున్నట్లు పోలీసులు తెలిపారు. క్వాక్టా పట్టణం సమీపంలోనూ, ఫౌగక్చావో సమీపంలోనూ భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య భారీగా కాల్పులు జరుగుతున్నట్లు తెలిపారు. మెయిటీ తెగవారిని షెడ్యూల్డు తెగల జాబితాలో చేర్చడంపై పరిశీలించాలని మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఏప్రిల్‌లో ఆదేశించింది. దీనిపై కుకీ తెగవారు అభ్యంతరం తెలిపారు. మే 3న నిరసన ప్రదర్శనను నిర్వహించారు. అప్పటి నుంచి మెయిటీ, కుకీ తెగల మధ్య హింసాత్మక ఘర్షణలు జరుగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యలపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సమస్యపై పార్లమెంటులో ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. మోదీ ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని కూడా ప్రతిపాదించాయి. దీనిపై ఈ నెల 8, 9, 10 తేదీల్లో లోక్ సభలో చర్చ జరుగుతుంది. మోదీ ఈ నెల 10న సమాధానం చెబుతారు.

# ఏపీలో అవినీతి నిరోధానికి ప్రభుత్వం సంసిద్ధం.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 5:
ఏసీబీ ఆధ్వర్యంలో పనిచేసే అవినీతి నిరోధక టోల్ ఫ్రీ 14400 ఈ నెంబర్ కి ఫోన్ చేస్తే 5000/- రూ ను%శీ%చి 10000/-రూ ఇవ్వనున్నారు.దీని ద్వారా ప్రభుత్వ ఉద్యోగుల అవినీతిపై ఫిర్యాదులకు మరింత వీలు కలుగుతుంది.
ఎక్కడైనా, ఎవరైనా, కలెక్టరేట్ కార్యాలయం అయినా, ఆర్డీఓ కార్యాలయం అయినా, విద్యుత్ శాఖ కార్యాలయం అయినా, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు అయినా, మండల కార్యాలయం అయినా, తహసీల్దార్ అయినా, పోలీస్‌స్టేషన్ అయినా, వాలంటీర్, సచివాలయం, ప్రభుత్వ హాస్పిటల్స్ మరియు 108, 104 సర్వీసులు అయినా..ఎవరైనా ఎక్కడైనా కూడా లంచం అడిగితే..14400కి ఫోన్ చేసి మీ యొక్క ఆర్జి లేఖ ఆ అధికారి పేరుతో ఫిర్యాదు చేయాలని పిలుపు నిచ్చారు.పాస్ బుక్, కుటుంబ సభ్యులతో కూడిన సర్టిఫికేట్, జనన - మరణ ధ్రువీకరణ పత్రం, కులము, ఆదాయము, ఈ డబ్ల్యూ ఎస్ ఇలా అనేక సర్వీసులు సంబంధించిన నెంబర్స్ తో ఫిర్యాదులు చెయ్యాలని కోరారు.ఎవరైనా చేయాల్సింది ఒక్కటేనని అదే ఆర్జి నెంబర్, లేఖ సంబంధించిన కార్యాలయంలోని సిబ్బంది వివరాలతో ఫోన్ చెయ్యండి...గిఫ్ట్ పట్టండి.
తమ చేతుల్లోని ఫోన్‌లోకి ఏసీబీ 14400 యాప్‌ను డౌన్లోడ్ చేసి, బటన్ ప్రెస్‌చేయండి.

